

తుర్కయాంజల్ మున్సిపల్ పరిధిలోని సూరజ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

# గులాబీ దూకుడు

- ప్రచారంలో హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- నిత్యం ప్రజలతో మమేకమై అభివృద్ధిని వివరిస్తూ.. ఓట్ల అభ్యర్థన
- అభ్యర్థులకు జనం నీరాజనం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు జేజేలు పలుకుతున్న సబ్బండ వర్ణాలు

రంగారెడ్డి, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ) : రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలకు అందని విధంగా దూసుకుపోతున్నారు. నిత్యం జనంలోనే ఉంటూ వారి మన్ననలు పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడ చూసినా బీఆర్ఎస్ అభ్యర్థులకు జనం నీరాజనం పడుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులే కాకుండా వాళ్ల తరపున కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు సైతం సబ్బండ వర్ణాల మద్దతు కూడగడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు.

### తమదైన శైలిలో ప్రచారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో ప్రజలతో భాగస్వాములవుతూ తమదైన శైలిలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, కాలె యాదయ్య, అంజయ్య యాదవ్‌లు నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తమను ఆశీర్వదిస్తే రాబోయే ఐదేండ్లలో నియోజకవర్గాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ వివిధ వర్గాలు, కుల సంఘాలను కలిసి మద్దతు కోరుతున్నారు. అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థల అసోసియేషన్లు, డాక్టర్లు, మెడికల్ షాపు యజమానులు, న్యాయవాదులు, రిటైర్డు ఉద్యోగులు, కాలనీ అసోసియేషన్లతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ మద్దతు పొందుతున్నారు. సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ ప్రతిపక్షాల పార్టీల నాయకుల మాటలకు దీటుగా సమాధానం చెబుతున్నారు.

### క్యాడర్‌లో మ్యానిఫెస్టో జోష్

బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. పార్టీ శ్రేణులు సైతం ఉత్సాహంతో మ్యానిఫెస్టోతో ప్రజల ముందుకెళ్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నియోజకవర్గంలోనూ అంచనాలకు మించి అభివృద్ధి జరిగిందని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందినందున గతంలో కంటే ఈసారి అదనపు మద్దతు ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది.

# యువత సంక్షేమానికి పెద్దపీట

- విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాధాన్యతను కల్పించిన సీఎం కేసీఆర్
- కేంద్రం ఇవ్వకున్నా.. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు
- యువత బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి
- జిల్లెలగూడ యువగర్జనలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

రంగారెడ్డి, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ) : యువత సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో ఆదివారం రాత్రి నిర్వహించిన యువగర్జన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. దేశంలో ఏ పార్టీకి లేనంత యువశక్తి బీఆర్ఎస్‌కే ఉందన్నారు. సీఎం కేసీఆర్ సైతం యువతను అక్కున చేర్చుకుని అసెంబ్లీ, పార్లమెంట్‌తో పాటు కార్పొరేషన్లలో అవకాశాలు కల్పించారన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచే ఉద్యోగాల జాతర కొనసాగుతున్నదని, ఇప్పటికే లక్షా 60 వేల ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయగా.. మరో 70వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న కేంద్రంలోని బీజేపీ మాటలు నీటిమూటలుగానే మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రభుత్వం ఐటీఐఆర్‌ను రద్దు చేస్తే.. కాంగ్రెస్ వాళ్లు ఫ్యాక్స్ కాన్‌ను తెలంగాణ నుంచే తరలించే కుట్రలు చేస్తున్నారన్నారు.

### విద్యా హబ్‌గా తెలంగాణ

దేశంలో ఎక్కడాలేని విధంగా గురుకులాలతో పాటు అనేక విద్యా సంస్థలను ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసుకుని విద్యా హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దుకున్నామని మంత్రి సబితారెడ్డి అన్నారు. కేంద్రం ఇవ్వకున్నా.. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఓ వైపు ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు కల్పిస్తూనే.. ప్రైవేటు రంగంలో 24లక్షల ఉద్యోగాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఒక్క పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన యువతకు ధన్యవాదాలు తెలిపారు.



యువగర్జనకు హాజరైన యువకులు

### సబితక్క గెలుపు ఖాయం

చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారీగా తరలివచ్చిన అశేష యువతను చూస్తేనే మహేశ్వరంలో సబితక్క గెలుపు ఖాయమైనట్లు స్పష్టమవుతున్నదన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సబితక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యువ ప్రభంజనం..

మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల గూడ స్వాగత్ గ్రాండ్ సమీపంలోని లలిత చౌరస్తాలో నిర్వహించిన యువగర్జన కార్యక్రమం సూపర్ సక్సెస్ అయ్యింది. యువ ప్రభంజనంతో ఆ ప్రాం తం గులాబీమయమైంది. కార్యక్రమానికి ముం దు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చందనం చెరువు కట్టమీది నుంచి ర్యాలీగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి నడుచుకుంటూ సభాస్థలికి వచ్చారు. జై బీఆర్ఎస్.. జై సబితమ్మ నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది.

# సారు.. కారు.. సర్కారు మనదే..

- బీఆర్ఎస్‌తోనే యువతకు భవిత
- చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి
- అభివృద్ధిని చూసి ఆదరించండి : ఎమ్మెల్యే కాలె యాదయ్య
- బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనం




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, నవంబర్ 5 : బీఆర్ఎస్‌తోనే యువతకు మంచి భవిత అని, యువత అనుకుంటే దేనినైనా సాధించవచ్చని చేవెళ్ల ఎంపీ రం జిత్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బర్కల రాంరెడ్డి ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ, ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కేవలం 5 గంటల క రెంట్ సరఫరా చేసే కాంగ్రెస్ తెలంగాణలో అబద్ధా లు ప్రచారం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాల్సిన విషయం సారు.. కారు.. సర్కారు మనదే అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తొమ్మిదిన్నరేండ్లలో అనేక పరిశ్రమలను నెలకొల్పి 24 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలను కల్పించిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా మంత్రి కేటీఆర్ అనేక పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ సంపద సృష్టించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నంబ ర్ వన్‌గా తీర్చిదిద్దారని అన్నారు. యువత ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ చేసిన మేలును గ్రామాల్లో ప్రజలకు తెలిపి బీఆర్ఎస్ అభ్యర్థి యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించి.. కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలన్నారు.

### అభివృద్ధిపై చర్చించి నిర్ణయం తీసుకోవాలి

అంతకు ముందు ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ బ్రిడ్జిల నిర్మాణానికి అధిక నిధు లు కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఎవరు మంచి పని చేస్తే వారికి ఓటు వేయాలని, నేను పని చేయకపోతే నాకు ఓటు వేయొద్దని, గ్రా మాల్లో యువత చర్చ పెట్టాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రంగారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివారెడ్డి, మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ శివనీలచింటు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాంరెడ్డి, రైతు బంధు సమి తి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, స ర్పంచ్‌లు స్వర్ణలతాదర్శన్, లావణ్యాశంకర్, జహంగీర్, వెంకటేశం గుప్తా, భానుతేజ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజ్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మద్దెల జంగ య్య, వంగ శ్రీధర్ రెడ్డి, శేరి రాజు, సాయినాథ్, రాంరెడ్డి, ఎల్లన్న, నర్సింహులు, మైనార్టీ నాయకుడు ఎంఏ బాసిత్, వివిధ గ్రామాల యూత్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ యూత్ సమ్మేళనానికి హాజరైన యువకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**PLOT FOR SALE**

★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-317999

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.